25.01_Thur-Tharanam 1-8.qxd 1/24/2024 8:20 PM Page 1




www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**గురువారం** జనవరి 25 2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - హేమంత ఋతువుపుష్య మాసం - శుక్ల పక్షంతిథి:పౌర్ణమి రా10.37 వరకువారం:గురువారం (బృహస్పతివాసరే) నక్షత్రం:పునర్వసు ఉ8.07 వరకు తదుపరి పుష్యమి యోగం:విష్కంభం ఉ7.45 వరకుకరణం:విష్ఠి ఉ10.04 వరకు తదుపరి బవ రా10.37 వరకువర్జ్యం:సా4.43 - 6.26దుర్ముహూర్తము:ఉ10.20 - 11.05 మ2.48 - 3.33అమృతకాలం:ఉ7.16 వరకు మరల తె3.03 - 4.46రాహుకాలం:మ1.30 - 3.00 యమగండ/కేతుకాలం:ఉ6.00 - 7.30

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 124 వైఎస్ఆర్/కడప గురువారం 25 జనవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 124 YSR/KADAPA Thursday, 25 January 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## ఆడపిల్లల అభ్యున్నతికి తోడ్పడేలా నిర్ణయాలు



ఢిల్లీ: జనవరి 24 (తరణం బ్యూరో)కేంద్ర ప్రభుత్వం ఆడపిల్లల అభ్యున్నతికి తోడ్పడేలా విధానపర నిర్ణయాలు తీసుకుంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బుధవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు.సమాజాన్ని మార్చే శక్తి ఆడపిల్లలకు ఉంది. వారు నేర్చుకోవడానికి, ఎదగడానికి, తమ కాళ్ల మీద తాము నిలబడేలా చేయడానికి బీజేపీ అహర్నిషలు కృషి చేస్తోంది. ఆడపిల్లల తిరుగులేని స్ఫూర్తిదాయక విజయాలు చరిత్రలో నిలిచిపోతున్నాయి. అన్ని రంగాల్లో ఆకాశమే హద్దుగా దూసుకెళ్తున్న వారి గమనం ఎందరికో స్ఫూర్తిదాయకం. ఆడపిల్లలు దేశాన్ని, సమాజాన్ని మెరుగుపరిచే పౌరులు. వారిని రక్షించేందుకు 2015 నుంచి బేటీ బచావో - బేటీ పడావో అంటూ ఎన్నో వినూత్న పథకాలను తీసుకొచ్చాం" అని ప్రధాని ఎక్స్‌లో రాసుకొచ్చారు.

## కుర్తా చిరిగిందని విరాళమిస్తే.. : కర్పూరీ ఠాకుర్ నిరాడంబరతను గుర్తుచేసుకున్న మోదీ

ఢిల్లీ: జనవరి 24 (తరణం బ్యూరో)బిహార్ రాష్ట్రంలో 'జన నాయక్'గా ప్రసిద్ధి పొందిన మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత కర్పూరీ ఠాకుర్ కు కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' ప్రకటించిన విషయం తెలిసిందే.నేడు ఆయన 100వ జయంతి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ (%ూవీ వీశీసఱ%) ఆయనకు నివాళులర్పించారు. ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ తన బ్లాగ్‌లో సుదీర్ఘ పోస్ట్ చేశారు.''సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడి కోట్లాది మంది ప్రజల జీవితాలను మార్చిన జననాయక్ కర్పూరీ ఠాకుర్ శత జయంతి నేడు. ఆయనను ప్రత్యక్షంగా కలిసే అవకాశం నాకు ఎన్నడూ రాలేదు. కానీ, ఆయన గురించి చాలా విన్నాను. అత్యంత వెనుకబడిన వర్గం నుంచి వచ్చిన ఆయన.. ఎన్నో అడ్డంకులను అధిగమించి సమాజ అభివృద్ధి కోసం పాటుపడ్డారు. ఠాకుర్‌జీ తన జీవితాంతం నిరాడంబరత, సామాజిక న్యాయం అనే రెండు స్తంభాలపైనే నిలబడ్డారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండి కూడా తన కుమార్తె పెళ్లిని సొంత డబ్బులతో జరిపించారు" అని ప్రధాని తెలిపారు.చిరిగిన కుర్తాతో వస్తే..ఈ సందర్భంగా కర్పూరీ ఠాకుర్ నిరాడంబరతను చాటిచెప్పే మరో సంఘటనను ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. "అది 1977లో జరిగిన సంఘటన. ఠాకుర్‌జీ అప్పుడే బిహార్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అప్పుడు దిల్లీ, పట్నాలో జనతా ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఆ సమయంలో లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ పుట్టినరోజును జనతా నేతలు ఘనంగా నిర్వహించారు. పెద్ద పెద్ద నాయకులు హాజరైన ఆ వేడుకలో సీఎం ఠాకుర్‌జీ చిరిగిన కుర్తాతో కన్పించారు. దీంతో అప్పటి జనతా పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌జీ మాట్లాడుతూ.. ఠాకుర్‌జీ కొత్త కుర్తా కొనుక్కొనేందుకు విరాళం ఇవ్వాలని తనదైన శైలిలో ప్రజలను అడిగారు. కానీ, ఠాకుర్‌జీ గురించి తెలుసు కదా..! విరాళాన్ని అందుకున్న ఆయన.. ఆ మొత్తాన్ని సీఎం సహాయ నిధికి ఇచ్చేశారు" అని



ఆయన నిస్వార్థ సేవానిరతిని ప్రధాని కొనియాడారు.ఠాకుర్‌జీ చూపిన బాటలోనే తమ ప్రభుత్వం గత పదేళ్లుగా ప్రజలకు సేవ చేస్తోందని మోదీ అన్నారు. "ప్రజల కోసం ఆయన చేసిన సేవలకు కోటి కోటి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. దురదృష్టవశాత్తూ ఆయన సేవలు అవసరమైన సమయంలోనే.. మనం ఆయనను కోల్పోయాం. కానీ, ఆయన ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటారు. ఆయనే నిజమైన జననాయక్..!" అని మోదీ నివాళులర్పించారు.

## ఇండియా కూటమికి సీఎం మమతా షాక్.. ఒంటరిగానే పోటీకి



కోల్‌కతా: జనవరి 24 (తరణం బ్యూరో)ప్రతిపక్ష ఇండియా కూటమికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ భారీ షాక్ ఇచ్చారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీపై బుధవారం సంచలన ప్రకటన చేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో బెంగాల్ నుంచి తమ పార్టీ ఒంటరిగ పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. తాము కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవడం లేదని స్పష్టం చేశారు. కాగా లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీని అధికారం నుంచి గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు ఇండియా కూటమిగా ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ కూటమిలో తృణమూల్ కాంగ్రెస్ కూడా భాగమే. ప్రస్తుతం ఎన్నికల కోసం రాష్ట్రాల వారీగా కూటమిలోని పార్టీల మధ్య సీట్ల పంపకాల విషయంలో చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే మమతా తాజాగా ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## అస్సాం ఉద్రిక్తతల వేళ.. మళ్లీ సంచలన ఆరోపణలకు దిగిన రాహుల్ గాంధీ




గువాహటి: జనవరి 24 (తరణం బ్యూరో)రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర దూకుడుతో.. అస్సాం(అసోం) రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగేలా కనిపిస్తున్నాయి. తాజాగా రాహుల్ మరోసారి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిపై తీవ్రస్థాయిలో విమర్శలు సంధించారు.ఈ క్రమంలో మరోమారు సంచలన ఆరోపణలే చేశారాయన. అసోంలో ఉద్రిక్త పరిస్థితుల నడుమ.. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ కీలక నేతలపై కేసు నమోదు అయిన సంగతి తెలిసిందే. అయినా ఆయన వెనక్కి తగ్గడం లేదు. దేశంలోనే అత్యంత అవినీతిపరుడు హిమంత శర్మ అని బుధవారం ఉదయం రాహుల్ గాంధీ మరోసారి వ్యాఖ్యానించారు. అంతేకాదు అమిత్ షా గుప్పిట్లో శర్మ ఉండిపోయారని.. షానే ఆయన్ని వెనకుండి నడిపిస్తున్నారంటూ ఆరోపించారు. బుధవారం ఉదయం బారాపేటలో భారత్ జోడో న్యాయ్ యాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. "ఆయన దేశంలో అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రి. ఈ విషయాన్నే నేను అన్నట్లు ఆయనకు మీరు(మీడియాను ఉద్దేశించి..) తెలియజేయండి. అసోం ముఖ్యమంత్రి అమిత్ షా నియంత్రణలో ఉన్నారు. షాకు గనుక వ్యతిరేకంగా మాట్లాడితే వెంటనే ఆయన్ని పార్టీలో నుంచి గెంటేస్తారు" అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఎవరెన్ని ఆటంకాలు కలిగించినా.. అనుకున్న మార్గంలోనే జోడో న్యాయ్ యాత్ర ముందుకు సాగుతుందని స్పష్టం చేశారాయన.

## సీఎం రేవంత్ సెక్యూరిటీలో లీక్ రాయుళ్లు.

### . ఐబీ కీలక నిర్ణయం



హైదరాబాద్, జనవరి 24 (తరణం బ్యూరో): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సెక్యూరిటీ విషయంలో ఇంటెలిజెన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. లీక్ రాయుళ్లు ఉన్నారనే పక్కా సమాచారంతో ఆయన దగ్గరి పోలీస్ సెక్యూరిటీ సిబ్బంది మొత్తాన్ని మార్చేయాలని నిర్ణయించుకుంది.తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి సంబంధించిన ప్రతీ సమాచారం లీక్ అవుతోందనే నేపథ్యంలోనే ఐబీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వద్ద భద్రతా అధికారులను మార్చాలని నిర్ణయించింది. ముందుగా పోలీస్ సెక్యూరిటీని మార్చేసింది. మాజీ సీఎం కేసీఆర్ దగ్గర పని చేసిన ఏ ఒక్క అధికారిని.. సిబ్బందిని కూడా సీఎం రేవంత్ వద్ద పెట్టొద్దని నిర్ణయించినట్లు నిఘా వర్గాల ద్వారా తెలిసింది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరాక పలు విభాగాల అధిపతుల్ని మార్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కీలకమైన నిఘా విభాగాధిపతిగా శివధర్‌రెడ్డిని నియమించింది రేవంత్ సర్కార్.

## భాజపాతో వైకాపాది కంటికి కనిపించని పొత్తు:

### వైఎస్ షర్మిల



విశాఖ జనవరి 24 (తరణం బ్యూరో): రాష్ట్రంలో కుమ్మక్కు రాజకీయాలు నడుస్తున్నాయని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. పాలకపక్షం, ప్రతిపక్షం భాజపాతో ములాఖత్ అయ్యాయని ఆరోపించారు.విశాఖలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. "భాజపాతో వైకాపా కంటికి కనిపించని పొత్తు పెట్టుకుంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్ మాట్లాడారు. అధికారంలోకి వచ్చాక దానిపై పోరాటమే లేదు.విశాఖకు ఏం చేశారు? రైల్వే జోన్ కూడా ఇవ్వలేదు. గంగవరం పోర్టులో రాష్ట్ర వాటాను అప్పనంగా ఇచ్చేశారు. విశాఖ ఉక్కు కార్మాగారానికి తూట్లు పొడుస్తున్నారు.స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్వీర్యం చేశాయి. ఇప్పుడున్న ప్రభుత్వం పోవాలి.. కాంగ్రెస్ రావాలి" అని పిలుపునిచ్చారు.

## నిజం గెలవాలి' యాత్ర.

### . తెదేపా కార్యకర్త కుటుంబాన్ని ఓదార్చిన నారా భువనేశ్వరి



జగ్గంపేట: జనవరి 24 (తరణం బ్యూరో) తెదేపా అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన 'నిజం గెలవాలి' యాత్ర ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కొనసాగుతోంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాల్ని ఆమె పరామర్శిస్తున్నారుజగ్గంపేట మండలం గుర్రంపాలెంలో తెదేపా కార్యకర్త పడాల వీరబాబు కుటుంబాన్ని భువనేశ్వరి ఓదార్చారు. కుటుంబసభ్యుల యోగక్షేమాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థికసాయం కింద రూ.3లక్షల చెక్కును అందజేశారు. నేడు తుని, కాకినాడ నియోజకవర్గాల్లోనూ ఆమె పర్యటించనున్నారు. గురువారం పి.గన్నవరం, అమలాపురం, రాజోలు, మండపేట.. శుక్రవారం అనపర్తి, నిడదవోలు, కొవ్వూరు, రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటన కొనసాగనుంది.

25.01_Thur-Tharanam 1-8.qxd 1/24/2024 8:20 PM Page 2



# బాలికల పరిరక్షణ అందరి బాధ్యత :

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్
### ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం..
### ..జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన
### జిల్లా ఇన్చార్జి కలెక్టర్



అన్నమయ్య జనవరి 24 (తరణం బ్యూరో)బాలికల పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అన్నారు.జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం రాయచోటి డైట్ స్కూల్ వద్ద జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. డైట్ స్కూల్ నుంచి నేతాజీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ..... బాలికా సంరక్షణతో పాటు సాధికారత కల్పించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగా బాలికలకు కల్పించిన హక్కులను గౌరవించాలన్నారు. ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా అవకాశాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. భ్రూణ హత్యల నిరోధాన్ని సామాజిక బాధ్యతగా తీసుకుని వ్యతిరేకించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో బాలబాలికల మధ్య తేడాలు చూపవద్దన్నారు. చిన్నతనం నుంచే బాలికలకు అవకాశాలు కల్పించినపుడే సమాజంలో మార్పు సాధ్యం అవుతుందన్నారు. ఆడపిల్లలకు ప్రభుత్వ పరంగా చాలా అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. కే.కొండయ్య, ఐసిడిఎస్, వైద్య సిబ్బంది, డైట్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట.జనవరి.24 (తరణం ప్రతినిధి) రాజంపేటలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం రాజంపేట మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజంపేట పార్లమెంట్ నాయకులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అందకపోతే వాటిని ఈ వికసిత్ భా సంకల్పయాత్ర కార్యక్రమం రోజే అధికారుల దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వ పథకాలను వారికి వివరించి న్యాయం చేయడం జరుగుతుందన్నారు.ఈ వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమమును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అనేక కార్యక్రమాల్లో గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద పేదలకు ఉచిత బియ్యం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద పేదవారికి ఉచిత ఇల్లు, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ కింద ప్రతి ఒక్కరికి ఐదు లక్షల విలువ చేసే ఆయుష్మాన్ భారత్ కార్డులు ,ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద 18 రకాల చేతివృత్తులు చేసుకునే వారందరికీ శిక్షణ ఇచ్చి శిక్షణ కాలంలో వారికి స్టయిఫండ్ ఇచ్చి అనంతరం వారికి 15 వేల రూపాయలు విలువచేసే పనిముట్లు ఇచ్చి, అనంతరం వారికి బ్యాంకు ద్వారా రుణ సదుపాయం కల్పించడమే కాకుండా ముద్ర లోన్స్ ద్వారా చిన్న చిరు వ్యాపారులకు లోన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి స్వామీజీ కింద తోపుడుబండ్లు ఇతర చిన్న వ్యాపారస్తులకు బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వడం అలాగే రైతులకు కిసాన్ సన్ నిధి ద్వారా సంవత్సరానికి 6000 రూపాయలు ఇవ్వడం, సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసుకునే వారికి కావాల్సిన పనిముట్లకు 50 శాతం సబ్సిడీ ఇవ్వడం, గర్భవతులకు ,చిన్న పిల్లలకు ఉచితంగా పౌష్టికాహారం సరఫరా చేయడం, ప్రతి ఒక్కరికి మంచినీటి వసతి కోసం ప్రధానమంత్రి హర్ ఘర్ ఘర్ జల్ మిషన్ పథకం కింద అర్హులైన పేద వారందరికీ ఉచితంగా ఇంటింటికి కులాయి కనెక్షన్, అలాగే మరుగుదొడ్లను పట్టించడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీ కాలవలు ఇవన్నీ కూడా కేంద్ర ప్రభుత్వమే ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. కావున ప్రజలందరూ ఈ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి,మున్సిపల్ అధికారులు గోపీనాథ్,మధు, వివిధ డిపార్ట్మెంట్లు హౌసింగ్ డిపార్ట్మెంట్, బ్యాంకింగ్, ఐసిడిఎస్, మెప్మా ,హెల్త్, ఆశా వర్కర్లు, బిజెపి ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి నరేంద్ర రాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు సునీత తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో మిట్స్ కళాశాలలో నేత్ర పరీక్ష శిబిరం.

### లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి అధ్యక్షులు
### డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.



మదనపల్లి జనవరి 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నేత్ర పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో మొత్తం 189 మందికి స్క్రీనింగ్ చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం అయన మాట్లాడుతూ విద్యార్థి యువత దృష్టి సమస్యలు ఉంటే వారి భవిష్యత్తు కు, విద్యాభ్యాసానికి అవరోదం కలుగుతుందనే సదుద్దేశ్యం తో నేత్ర పరీక్ష శిబిరం ఏర్పాటు చేసి స్క్రీనింగ్ చేయడం ద్వారా సమస్యలు గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో సమస్యలు వున్న వారికి లయన్స్ క్లబ్ అఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో మదనపల్లి లయన్స్ కంటి ఆసుపత్రి నందు పరీక్షలు నిర్వహించడం జరుగు తుందని అవసరమైతే క్యాటరాక్ట్ సర్జరీ చేయడం, వైద్యులు సూచనలు మేరకు కంటి అద్దాలు మరియు మందులు అందజేయడం జరుగు తుందని స్పష్టం చేశారు.కాగా మిట్స్ కళాశాల లో స్క్రీనింగ్ చేసిన వారికి కంటి అద్దాలు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ ప్రధాన ఉద్దేశ్యం దృష్టి లోపాలతో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి వారికి అండంగా నిలబడి ఆదుకోవడమే నన్నారు. ఇదే స్ఫూర్తి తో భవిష్యత్తు లోను మరిన్ని క్యాంపు లు ఏర్పాటు చేస్తూ ప్రజలకు తమ సేవలు కొనసాగుస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ పి ఆర్ ఓ గౌతమ్ రెడ్డి, నాదెళ్ల ద్వారక నాథ్, తులసి రామ్ నాయుడు, లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు నివేదిత మరియు మిట్స్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం

### - విల్లూరి పైడారావు



(అనకాపల్లి.జనవరి24, తరణం ప్రతినిధి)అధికార పార్టీ బీసీలకు అన్ని విధాల అన్యాయం చేస్తుందని ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ విశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విల్లూరి పైడారావు ప్రభుత్వం పై ధ్వజమెత్తారు,ఈ ప్రభుత్వంలో బీసీలకు అన్ని రంగాలలో అన్యాయమే జరిగిందని ప్రకటనలు తప్పితే బీసీలకు చేసింది ఏమీ లేదని బుధవారం ఒక ప్రకటనలో విల్లూరి పైడారావు అన్నారు,బిసి కులగణన చేస్తామని ప్రకటనలు ఇచ్చి ఇప్పుడు వాలంటీర్లతో అన్ని కులాల లెక్కలు చేస్తున్నారని వాలంటీర్లు ఏ అర్హత ఉన్నాదని ఎన్నికల ముందు వారిని ఇంటింటికి పంపించి తప్పుడులెక్కలు చేయుస్తున్నారని ఏ విధంగా కులాలను గుర్తిస్తున్నారని బహిరంగంగా ప్రజలకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ని పైడారావు ఈ సందర్బంగా కోరారు,ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు చేస్తున్న అన్యాయాన్ని బీసీ ప్రజలు తెలుసుకున్నారని దానికి ప్రతిఫలం ఏమిటో ఈ ప్రభుత్వానికి ఎన్నికలలో తెలియజేస్తారని పైడారావు అన్నారు,బీసీలకు జనగణన చేస్తానని మోసపూరిత ప్రకటనలు చేసి న్యాయం చేయబోగా అన్యాయం చేస్తుందని పైడారావు అన్నారు,అనకాపల్లిజిల్లా కలెక్టర్ సమావేశంలో జనగణన లెక్కలు ప్రభుత్వ ఉద్యోగులతో చేయించాలని ఇందులో వాలంటరీ వ్యవస్థతో చేయించవద్దని బీసీ సంఘాలన్నీ కలెక్టర్ కి విన్నవించడం జరిగిందని దానిపై అనకాపల్లి జిల్లా కలెక్టర్ వాలంటీర్లు తోచేయించమని చెప్పి ఇప్పుడు ఎన్నికల ముందు వాలంటీర్లను ఇంటింటికి పంపించడం ఏంటని పైడారావు ప్రశ్నించారు,జిల్లా కలెక్టర్ వెంటనే జనగణన విధుల నుండి వాలంటరీ తప్పించి చట్టబద్ధంగా బిసి లెక్కల తేల్చాలని పైడారావు కోరారు.

# మదనపల్లె ఆర్డీఓ మరియు తహసీల్దార్ ను కలిసి వినతి పత్రం ఇచ్చిన ఒక్కలిగర సంఘం నాయకులు.







మదనపల్లె జనవరి 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లె పట్టణం సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఆర్డీఓ మురళి మరియు మండల తహసీల్దార్ మహబూబ్ చాంద్ ను కలిసి ఒక్కలిగర సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. బుధవారం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2019 సంవత్సరం లో వక్కలిగర (మొరుసు కాపులు) లను అప్పటి ప్రభుత్వం జీవో నెంబర్ 33 ప్రకారం బిసి బి లుగా గుర్తించాలని ఆర్డర్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అప్పటి నుండి సంబంధిత అధికారులను ఒక్కలిగరులను బీసీబీలుగా గుర్తించి సర్టిఫికెట్స్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని కోరడమైందన్నారు. ఇప్పుడు జరుగుతున్న కులగనన లొనైనా ఒక్కలిగరులను మొరుసు కాపులు గా ఉన్న మాకుబీసీ బీ లుగా గుర్తించ డానికి వీలుగా సంబంధిత అధికారులకు జీవో ప్రకారం సర్క్యులర్ జారీ చేయాలనీ ఆర్డీఓ మండల ఎంపీడీఓ లకు సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జి. వెంకటేశ్వర రెడ్డి, వై. సురేందర్ రెడ్డి, సి. యుగందర్ రెడ్డి, ఎన్. ప్రభాకర్ రెడ్డి, వి. వెంకట రెడ్డి, పి. రవీంద్ర రెడ్డి, వై. చంద్రశేఖర్ రెడ్డి, డి. భాస్కర్ రెడ్డి, ఎస్. మహేష్ రెడ్డి, ఎం. రెడ్డి శేఖర్ రెడ్డి, ఎం. రవీంద్ర రెడ్డి, ఎం. వెంకట రమణ రెడ్డి, ఎం. మధుకర్ రెడ్డి, బి. ఆనంద రెడ్డి, వై. రెడ్డి శేఖర్ రెడ్డి, కె. సురేందర్ రెడ్డి, ఎం. శ్రీనివాసులు రెడ్డి, బి. శ్రీకాంత్ రెడ్డి లు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ కు లైన్ మెన్ శ్రీనివాసులు మృతి...





నెల్లూరు జనవరి 24(తరణం బ్యూరో )పొలంలో విద్యుత్ వైర్లు సరి చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై లైన్ మెన్ మృతి చెందిన సంఘటన సైదాపురం మండలంలో చోటు చేసుకుంది.సైదాపురంలో నివాసముంటున్న లైన్ మెన్ చెంజి శ్రీనివాసులు మృతి చెందడంతో కుటుంబంలో విషాద చాయలు అలుముకున్నాయి..ఈ మేరకు సైదాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.సైదాపురంలో నివాసముంటున్న చెంజి శ్రీనివాసులు మండల పరిధిలోని పాలూరు సబ్ స్టేషన్ లో విద్యుత్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో భాగంగా బుధవారం ఉదయం వేములచేడు లోని పంట పొలాల్లో నూతనంగా విద్యుత్ లైన్ ఏర్పాటుకు సిబ్బందితో కలిసి పనులు చేస్తుండగా...పైన వెళుతున్న లెవన్ కేవీ విద్యుత్ వైరు చేతికి తగలడంతో కింద పడిపోయాడు..అక్కడున్న వారు ప్రమాదాన్ని గుర్తించే సరికి శ్రీనివాసులు అప్పటికే మృతి చెందాడు..సంఘటన స్థలికి పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు.మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం గూడూరులోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.లైన్ మెన్ శ్రీనివాసులు మృతి చెందడంతో కుటుంబంతోపాటు విద్యుత్ లో విషాద చాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు బోరున విలపించడం అక్కడి వారికి కంటతడి పెట్టించింది.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దిగువ కాశీరావుపేటలో బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం.

### పాల్గొన్న నియోజకవర్గం ఇంచార్జి
### దొమ్మలపాటి రమేష్.



మదనపల్లె జనవరి 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం, మదనపల్లి మండలం దిగువ కాశీరావుపేటలో బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మదనపల్లె మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ పాల్గొన్నారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ మానిఫెస్టో లోని పథకాలను వివరిస్తూ మహిళలను, యువతను ఆకట్టుకుంటు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దొమ్మల పాటి రమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ని గెలిపిస్తేనే రాష్ట్ర ప్రజలకు మంచి జరుగు తుందన్నారు. ఇప్పటికె చంద్రబాబు నాయుడు మిని మేనిఫెస్టో లో ఆరు పథకాలు ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. కావున రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ఓటుతో గుణపాఠం చెప్పి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు భవాని ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి చల్లా శ్రీనివాసులు, యునిట్ ఇంచార్జి చల్లా నరసింహులు, ముని రాజ, మండల తెలుగుయువత అధ్యక్షులు రమణ యాదవ్, జయరామ్, సహదేవ మరియు మండల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# భారతి సిమెంట్ పరిశ్రమలో రోడ్డు భద్రతా వారోత్సవాలు.




కమలాపురం, జనవరి 24(తరణం విలేకరి) భారతి సిమెంట్ పరిశ్రమ నందుజాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారంట్రక్ డ్రైవర్స్ కు ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం జరిగినది అలాగే ట్రక్స్. ట్రాక్టర్స్, బైక్స్ లకు రేడియం స్టిక్కర్స్ లను అతికించడం దానితోపాటుపాటు రహదారి భద్రతా అవగాహన చిత్రాలు అతికించడం జరిగినది, భద్రతా పోటీలలో పాల్గొన్న డ్రైవర్స్ కు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భారతి సిమెంట్ చీఫ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆఫీసర్ సాయి రమేష్ మాట్లాడుతూ నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాల నుంచి అవగాహన తెచ్చుకోవాలని అలాగే ప్రతి ఒక్కరూ క్రాస్ హెల్మెట్ మరియు సీట్ బెల్టు ను ధరించాలి. మద్యమును సేవించి వాహనమును నడపరాదని, అందరూ రహదారి భద్రతా సూచనలు గౌరవించాలనితెలియజేశారు, ఈ కార్యక్రమంలో డిజిఎం జగదీశ్వర్ రెడ్డి, హెచ్ఆర్ హెడ్ గోపాల్ రెడ్డి, సేఫ్టీ ఆఫీసర్ జి మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగినది

# జాతి అభివృద్ధి కోసం రాయలసీమ బలిజ సేవా సమితి ఆవిర్భావం.

## సేవా కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత.

## అధ్యక్షులు వైశ్యా బ్యాంకు రమణ.

మదనపల్లె జనవరి 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :జాతి అభివృద్ధి కోసం రాయలసీమ బలిజ సేవా సమితి ని ఏర్పాటు చేయడం జరిగిందని అధ్యక్షులు వైశ్యా బ్యాంకు రమణ వెల్లడించారు. బుధవారం అయన మాట్లాడుతూ రాయలసీమ బలిజ సేవా సమితి ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలకు చేయడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నామని పేర్కొన్నారు. రాయలసీమ బలిజ సేవా సమితి ఏర్పాటు చేయడానికి అనుమతి రాగానే బసిని కొండ నందు గల శ్రీ రామాలయం లో అయోధ్య నందు బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ జరిగిన రోజున రిజిస్ట్రేషన్ గుర్తింపు పత్రానికి ఆలయం లో పూజలు చేయించిన అనంతరం సుమారు 400 మంది రామ భక్తులకు, స్థానిక ప్రజలకు అన్నదానం చేయడం జరిగిందని వివరించారు. అంతే కాకుండా తాను ప్రతి యేటా ఆనవాయితీగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో ముఖ్యం గా చలికాలం లో యాచాకులకు, పేదలకు చలి నుండి రక్షణ కోసం రగ్గులు పంపిణి చేయడం, విద్యా సంవత్సరం ప్రారంభం లో పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ, చేయడం, వర్ష కాలం లో గ్రామీణ విద్యార్థులు పాఠశాల కు రాక పోకలు సాగించడానికి వీలుగా గొడుగు లు పంపిణి చేయడమే కాకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుందని చెప్పారు. రానున్న రోజుల్లో బలిజ కులాన్ని ఐక్యంగా ముందుకు నడిపించడం తో పాటు జాతి భవిష్యత్తు కోసం పిల్లలందరూ చదువుకొనేలా ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమం



లో గౌరవ అధ్యక్షులు రవి బందార్ల, ప్రధాన కార్యదర్శి ఎన్. ముని గోపాల కృష్ణ, లీగల్ అడ్వైసర్ కాలువ రఘుపతి, ఇంజనీర్ నాగరాజు, గిరీష్ కుమార్, జెవి రమణ, శ్రీధర్, టివియస్ బాబు, తేజ, కాకర్ల చలపతి, ఆటోమొబైల్స్ సుధా, బిసి మురళి లు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించమంటే పోలీస్ నిర్బంధాలు

## యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా




కడప జనవరి 24 (తరణం విలేకరి)మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించమంటే పోలీస్ నిర్బంధాలు ప్రయోగించే ఆపటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజ తెలిపారు. ఆయన పని చేసే పాఠశాల ఎంపీపీ ఎస్ శివాల పల్లి హరిజనవాడ వద్దకు చెన్నూరు పోలీసులు వెళ్లి విజయవాడలో జరిగే ధర్నాకు వెళ్ళద్దని ముందస్తు నోటీసు ఇవ్వటంజరిగిందన్నారు. కార్పొరేషన్ మున్సిపల్ పరిధిలో ఉన్నఉపాధ్యాయులను విద్యా శాఖలో కలిపిన ప్రభుత్వం వారి సమస్యలపరిష్కారంలోనూవిద్యారంగసమస్యల పరిష్కారంలోను తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తా ఉంది. గతంలో అనేక పోరాటాలు చేసిన సమస్యలు పరిష్కరిస్తామన్న అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఇంతవరకు ఏ ఒక్క సమస్య పరిష్కారం చేసినందుకు నిరసనగా ఈనెల 25న విజయవాడలో ధర్నా నిర్వహించడానికి పిలుపునిచ్చామన్నారు. అయితే ధర్నాలను చేసుకొనే నిరసన తెలిపే అవకాశం లేకుండా రాష్ట్ర ప్రభుత్వము పోలీసు నిర్బంధాన్ని ప్రయోగించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యాయులకు బదిలీలు లేక పదోన్నతులు చేపట్టకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో అధికారులు పరిష్కరిస్తామని మాట ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయకపోవడానికి కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలుపుకునే హక్కు లేకుండా ప్రభుత్వాలు కాలరాయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకొత్త పాఠశాలలు అనేక కాలనీలలో ప్రారంభించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే జనాభా విపరీతంగా మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పెరుగుతున్న కారణంగా నూతన పాఠశాలను ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు ఆ చర్యలు తీసుకుపోవటం అన్యాయం అన్నారు. అందుకోసం ఈ నెల 25న విజయవాడలో తలపెట్టిన ధర్నా ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# క్రీడా మహోత్సవమే "ఆడుదాం ఆంధ్రా"

## రాష్ట్రంలో యువతకు ప్రోత్సాహం అందించిన సీఎం జగన్

## దక్షిణంలో క్రీడలు ప్రారంభించిన ఎమ్మెల్యే వాసుపల్లి,ఆర్డీవో హుస్సేన్





(విశాఖపట్నం.జనవరి24, తరణం ప్రతినిధి)యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన క్రీడా మహోత్సవమే"ఆడుదాం ఆంధ్రా" అని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు క్రీడల్లో యువతను ప్రోత్సహిస్తూ నాణ్యమైన కిట్ల పంపిణీ చేసి పండుగ వాతావరణం నెలకొంది అన్నారు.దక్షిణ నియోజకవర్గ పరిధిలో బుధవారం ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ను ఎమ్మెల్యే వాసుపల్లి తో పాటు డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్,ఆర్డీవో హుస్సేన్,4వ జోనల్ కమిషనర్ శివప్రసాద్ ప్రారంభించారు. ఈ మేరకు అతిథులు కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు.అనంతరం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ బ్యాట్మెంటన్,వాలీబాల్, కబాడీ కోకో,క్రికెట్,కబడ్డీ ఐదు రకాల క్రీడల్లో 15 టీంలు 20 మ్యాచ్లో ఆడనున్నాయని వెల్లడించారు. నియోజకవర్గం స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులు డిస్టిక్ లెవెల్ స్టేట్ లెవెల్ లో ఎంపిక అవుతారని చెప్పారు,రాష్ట్రంలో మునుపెన్నడు జరగనీ విధంగా క్రీడా సంబరాలను గ్రామ వార్డు సచివాలయాల నుంచి రాష్ట్రస్థాయి క్రీడా వేదిక వరకు యువతను క్రీడారంగంలో ప్రోత్సహిస్తూ మరింత మెరుగైన క్రీడా ప్రమాణాలను అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టిన ఆడుదాం ఆంధ్ర ను విజయవంతం చేద్దామని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డు కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు

# గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే ధ్యేయం.

## ఆడుదాం ఆంధ్ర క్రీడల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి





కమలాపురం, జనవరి 24 (తరణం విలేఖరి) సీఎం జగన్ మో హన్ రెడ్డిచేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఒక విప్లవాత్మకమైన కార్యక్రమమని గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఇది దోహదం చేస్తుందని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఈరోజు కమలాపురం పట్టణంలోని సీఎస్ఐ చర్చి, మైదానంలో నియోజకవర్గస్థాయి ఆడదాం ఆంధ్ర క్రీడా పాటీలను ఆయన ప్రారంభించారు. క్రీడల ప్రారంభ కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె జెర్పిటిసి నరేన్ రామానుజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆడుదాం. ఆంధ్రా కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను గుర్తించి ఆయా రంగాలలో రాణించేలా తోడ్పతాడు అందించడం జరుగుతుందన్నారు. యువతలోని నైపుణ్యాన్ని వెలికి తీయడంతో పాటు క్రీడల్లో ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఆంధ్ర ద్వారా ఐదు అంశాలలో పాటీలను నిర్వహించడం.జరుగుతుందన్నారు. క్రీడల ప్రారంభించే కార్యక్రమంలో డ్వామా పిడి ఎదుభూషణ్ రెడ్డి, వైసీపీ పార్టీ నాయకులు పార్టీ మండల అధ్యక్షులు ఉత్తమారెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, ఉప మండలఅధ్యక్షులు చెన్నకేశవరెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్లు మారుబోళ్ళ శ్రీనివాసరెడ్డి, మహమ్మద్ షాడో, పట్టణ పార్టీ అధ్యక్షులు గంగాధర్ రెడ్డి, ఆర్.వి.ఎన్.ఆర్, పైడేల లక్ష్మీనారాయణ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి, ఇర్ఫాన్, గండి బాస్కర్ యాదవ్, సురేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

# టిడిపి హయాంలో ఒక్కో డ్వాక్రా మహిళకు 20, వేలు

## మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్



నెల్లూరు జనవరి 24(తరణం బ్యూరో )వైఎస్సార్ ఆసరా పథకం ఒక పెద్ద టోకరా పథకమని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ విమర్శించారు. గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత టిడిపి హయాంలో కోటి 24లక్షల మంది మహిళలు ఉంటే,, ఇప్పుడు 50 లక్షల మంది డ్వాక్రా మహిళలను తగ్గించారన్నారు.టిడిపి ప్రభుత్వం ఒక్కో మహిళకు 20 వేలు ఇచ్చారని,వైకాపా ప్రభుత్వం కేవలం 74లక్షల మందికి 15 వేల రూపాయల వంతున మాత్రమే ఇచ్చారని ఆయన వివరించారు. ఈ సమావేశంలో నాయకులు శివ కుమార్,కోటేశ్వర రావు, సురేంద్ర బాబు,చిరంజీవి, సునీల్, భారతి,శివ కుమార్,కోటేశ్వర రావు,సురేంద్ర బాబు,చిరంజీవి, సునీల్,భారతి, శివ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు లోకేష్ ఆదర్శం

## తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పుత్తా లక్ష్మి రెడ్డి

కమలాపురం, జనవరి 23: (కమలాపురం, జనవరి24(తరణం విలేకరి)రాష్ట్రంలో నేటి యువతకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదర్శనీయమని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పుత్తా లక్ష్మారెడ్డి తెలిపారు. కమలాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షులు పుత్తా ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలలో ఆయన పాటు సాయి నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మిరెడ్డి కేక్ కట్ చేసి అభిమానులకు కార్యకర్తలకు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ చేప ట్టిన యువగళం



యువతలో ఉత్సాహాన్ని నింపిందన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఖాదర్ బాషా, దాది రామయ్య, ప్రతాప్ రెడ్డి, ధర్మారెడ్డి వల్లె రామ సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సుబ్బిరెడ్డి, ఆవుల నాగేంద్రా, అబ్దుల్ నబి, కులాయి పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు




కడప, జనవరి 24 (తరణం ప్రతినిధి) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి- ఎస్.బాబా ఫక్రుద్దీన్ కడప నగరం చిన్న చౌక్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ను విజిట్ చేశారు. పిల్లలు

ఉంటున్న వసతి గదిలో ఫ్యాన్లు గాని లైట్లు గాని లేకపోవడము, బాత్రూంలో నీళ్ల నిలిచి ఉండడము, పిల్లలకు సోపులు ఇవ్వకపోవడం, హాస్టల్లో హిందీ మరియు మాథ్స్ టీచర్లు లేకపోవడం, సరియైన దారి లేకపోవడము చూసి జడ్జి అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు తదుపరి చర్యలు కోసం సిఫార్స్ చేస్తామని అని అన్నారు.



అనంతరం జడ్జి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పిల్లలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు సత్ప్రవర్తనతో విద్యను అభ్యసించాలి అని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు. వంటగదులను, వసతి గదులను, తరగతి గదులను పరిశీలించారు. మధ్యాహ్న సమయంలో వారికి అందుతున్న భోజనం సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల విద్యా , ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని అధికారులను ఆదేశించారు. విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించాలి అని అన్నారు. పిల్లలు ఏ ఏ తరగతులను అభ్యసిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఏ మణికుమారి, వార్డెన్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారిత పోస్టర్లు ఆవిష్కరించిన అతికారి దినేష్




రాజంపేట.జనవరి.24 (తరణం ప్రతినిధి)రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ బుధవారం రాజంపేట పట్టణ పరిధిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన మహిళా సాధికారత, ప్రతి రైతన్న కు కొండంత భరోసా మరియు భావితరాల భవిష్యత్ యువతి యువకులకు అండగా జనసేన పార్టీ పోస్టర్లను ఆవిష్కరిం. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ మహిళా సాధికారితే లక్ష్యంగా ప్రతి ఆడపడుచుకు అండగా ఉంటుందని తెలిపారు. భ్రూణ హత్యలు నిషేధించి బాలిక విద్యను ప్రోత్సహించాలని, స్త్రీ చదువుకుంటే కుటుంబానికి వెలుగునిస్తుందని తెలిపారు. భావితరాల భవిష్యత్తు యువతి, యువకుల చేతుల్లో ఉందని.. వారికి నాణ్యమైన విద్యా బోధనలు నేర్పించి ఉద్యోగ అవకాశాలు వచ్చేలా అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రోత్సాహం అందిచ్చి యువతి యువకులకు అండగా ఉండేందుకు జనసేన పార్టీ కృషి చేస్తుందని అన్నారు ఆ విధంగా చిన్నతనం నుంచే మహిళల పట్ల గౌరవ మర్యాదలు కలిగేటట్లు తల్లిదండ్రులు పిల్లల్ని పెంచాలని సూచించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అదేవిధంగా దేశంలో ప్రతి ఒక్కరికి అన్నం పెట్టే ప్రతి రైతన్నకు కొండంత భరోసా జనసేన పార్టీ నిలుస్తుందని రాష్ట్రంలో పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసి నష్టం వచ్చి అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులను సొంత నిధులతో మూడు వేల మంది రైతు కుటుంబాలను కుటుంబానికి లక్ష రూపాయలు ఇచ్చి ఆదుకున్న మంచి వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అటువంటి వ్యక్తిని ఆదరించాలన్నారు అన్నం పెట్టే రైతన్నను, మహిళామూర్తులను దైవ సమానులుగా చూడాలని అనేక వేదికలుగా పలుమార్లు ప్రస్తావించడం మహిళల పట్ల ఆయనకున్న గౌరవాన్ని సూచిస్తుందని ఇటువంటి విషయాలను ప్రజలు గ్రహించి ఆయనకు మద్దతుగా నిలవాలని తెలిపారు. జనసేనాని బాటలోనే జనసైనికులు కూడా నడుచుకుంటూ మహిళలు, వృద్ధులు, పేదల పట్ల కరుణా భావంతో మెలగాలని సూచించారు. జనసేన, టిడిపి కూటమి అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రణాళిక అబద్ధం గా ముందుకు వెళ్లడం జరుగుతుందని జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజు గ్లాసును ప్రతి ఒక్క ఇంటికి తీసుకువెళ్లడమే లక్ష్యంగా ఈ పోస్టర్లను రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అంటించడం జరుగుతుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత అధ్యక్షులు రంజిత్ కుమార్, లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కత్తి సుబ్బరాయుడు కొట్టే శ్రీహరి, కొండలగారి రవి, కొట్టే హరీష్, రత్నం, మస్తాన్, మల్లెల హరీష్, శివ, సునీల్ గౌడ, పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే ప్రజాపాలన

### పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసరెడ్డి, జనసేన నేత సుంకర శ్రీనివాసులు నగరంలోబాబుషూరిటీ భవిష్యత్కు గ్యారెంటి కార్యక్రమం

కడపజనవరి 24(తరణంవిలేకరి) వైకాపా ప్రభుత్వ పాలనలో అభివృద్ధిలో రాష్ట్రం రెండు దశాబ్దాలకు వెనుకపడిందని తిరిగి ప్రజా పాలనేకావాలంటే తెలుగుదేశం పార్టీ ఆధినేతచంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసరెడ్డి, జనసేన నేతసుంకరశ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ రోజు వారు నగర పరిధిలోని 7వ డివిజన్లో భారతీ బార్ లైను నుంచి బాబుమారిటీ భవిష్యత్కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఐదేళ్లపాటు పైసా కూడా కరెంటు చార్జీలు పెంచలేదని, వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు విరుద్ధంగా వివిధ పేర్లు పెట్టి కరెంటు చార్జీలను ఇబ్బడి ముబ్బడిగా పెంచిందన్నారు. ఐదేళ్ల లో జగన్ రెడ్డి పరిపాలనలో ఆదాయం పెరగకుండా చేసి తన సొంత ఖజానాను నింపుకొని ప్రజలను మోసం చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చి ప్రతి కుటుంబం పై నిత్యవసర సరుజలధరల రేట్లును, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచి, ఇంటి పన్నులను పెంచి, కరెంటు చార్జీలను పెంచి బాదుడే బాదుడు చేసి ప్రజలను నట్టేటముంచిందన్నారు.పండుగలుసంతోషంగా చేసుకోవాలని చంద్రబాబు నాయుడు ఆలోచిస్తే జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు ప్రవేశపెట్టిన క్రిస్మస్ కానుక సంక్రాంతి, కానుక రంజాన్ తోపా లను రద్దు చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత



మందుబాబు ప్రియులతో వారికి నకిలీ మందు పంపిణీ చేసి వారి మరణానికి కారణమయ్యారని పేర్కొన్నారు. టిడిపి ఐదేళ్లపాటుకరెంటు చార్జీలు పెంచలేదని వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నానా కొత్త పేర్లు పెట్టిఅధికంగా కరెంటుచార్జీలు పెంచి వసూల్చేస్తున్నారన్నారు. వైసిపిపరిపాలనలో నష్టపోయింది బడుగు బలహీన వర్గాలు అని తెలిపారు. రాష్ట్రంలో ఇసుకమట్టిని దోపిడీ చేసిదోచుకుటున్నాదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చినవెంటనే వారో ద్రబాబు నాయుడు అంగన్వాడి కార్యకర్తల డిమాండ్లన్నీ కూడా పరిష్కరిస్తారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణము, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 28న ఎ పి బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ 5వ జిల్లా మహాసభలు

-ప్రొద్దుటూరులో భవననిర్మాణ కార్మికులందరు హాజరై జయప్రదం చేయాలని ఎ పి బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కడపజిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె మద్దిలేటి పిలుపు.కడప , చిన్న చౌక్, జనవరి -24-(తరణం విలేఖరి)-బుధవారం కడపనగరంలోని చిలకలబావిదగ్గరఉన్న హెూచిమెన్ భవన్ (ఏఐటీయూసీ ఆఫీసు) లో ఏపీ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడపజిల్లా 5వ మహాసభల కరపత్రాలు ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె మద్దిలేటి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 నుంచి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్నటువంటి క్లెయిమ్ లు వెంటనే విడుదలచేయాలని తెలిపారు. ఈ రాష్ట్రప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి భవననిర్మాణ కార్మికులను చిన్నచూపు చూడడమే కాకుండా సంక్షేమబోర్డును నిర్వీర్యం చేయడం జరిగింది. జి.ఓ నం 17 ద్వారా కొట్లాదిరూపాయలు ప్రభుత్వ సంక్షేమపథకాలకు వాడుకోవడం జరిగిందన్నారు. మరోపక్కకరోనావచ్చి భవననిర్మాణరంగం కుదేలుఅయిపోయి కార్మికులు కుటుంబాలుగడవక, పనులులేక, ఇంటిఅద్దెలు కట్టలేక తీవ్రఇబ్బందులకు గురయ్యారని, కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారికష్టాన్ని మరింతకష్టంగా వృద్ధిచేసిందని తెలిపారు. మరోపక్క ఇసుకలేక, సిమెంట్, స్టీల్ ,గృహనిర్మాణ రామెటీరియల్ ల ధరలు ఆకాశాన్నంటాయని,ఇప్పటికైనా ఈ రాష్ట్రప్రభుత్వం 1996 చట్టాన్ని గౌరవించి సుప్రీంకోర్టు



తీర్పుప్రకారం సంక్షేమబోర్డు నిధులను భవననిర్మాణ కార్మికుల సంక్షేమానికి వాడాలని, లేనిపక్షంలో భవననిర్మాణ కార్మికులను ఏకంచేసి ప్రభుత్వం మెడలువంచి సంక్షేమబోర్డును కాపాడుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. పొద్దుటూరులోజరిగే ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడపజిల్లా 5 వ మహాసభలు జయప్రదం చేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడపజిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగన్న, కడపనగర నాయకులు ఈశ్వరయ్య, ఎం.రామాంజినేయులు, మున్నా ,రవి,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన తట్టి వేణుగోపాల్ రెడ్డి.

### సాదరంగా ఆహ్వానించిన ఇంఛార్జి దొమ్మలపాటి రమేష్.

మదనపల్లె జనవరి 24, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలం, తట్టివారిపల్లికి చెందిన తట్టి వేణుగోపాల్ రెడ్డి తన అనుచరులతో కలిసి బుధవారం వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ నేపథ్యంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ క్రమశిక్షణ, విలువలు కలిగిన పార్టీ తెలుగుదేశం అన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు నారా లోకేష్ పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి సముచిత స్థానం కల్పిస్తారన్నారు. తట్టి వేణుగోపాల్ రెడ్డి పార్టీలోకి రావడం శుభపరిణామమని, త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. అనంతరం తట్టి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా విధానాలతో ప్రజలు చాలా ఇబ్బందులు పడు



తున్నారనావారి అన్యాయాలను,అక్రమాలను ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం విధానాలు నచ్చి పార్టీలో చేరానన్నారు. త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో దొమ్మలపాటి రమేష్ నాయకత్వంలో పనిచేసి ఆయన విజయానికి కృషి చేస్తానన్నారు. వైకాపా నాయకుల ఆగడాలతో రాష్ట్ర ప్రజలు పూర్తి విసిగిపోయారన్నారు. మరో మూడు నెలల్లో ఆపార్టీ కనుమరుగవడం, టిడిపి ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు జోళపాలెం భవాని ప్రసాద్, పసుపులేటి శ్రీనివాసులు, వెంకటరమణ యాదవ్ మరియు పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల ద్రోహి సీఎం జగన్ రెడ్డి

### ఆసరా పేరుతో అక్క చెల్లెమ్మలకు టోకరా మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



రాజంపేట.జనవరి.24 (తరణం ప్రతినిధి)మహిళల ద్రోహి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు విమర్శించారు. బుధవారం రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆసరా పేరుతో ఆంధ్ర రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలకు టోకరా పెట్టి కల్లబొల్లి మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రాష్ట్రంలోని మహిళలకు తీరని ద్రోహం చేశాడని ఆరోపించారు.ముఖ్యంగా రెండు లక్షల మంది మహిళలపై వారి భర్తలపై తప్పుడు కేసులు బనాయించి అనేక రకాలుగా ఇబ్బందులు గురి చేశాడని, అంతేకాకుండా అందరి పిల్లలకు బాల్యం నుంచే చదువు చెప్పిన అంగన్వాడీల పై కేసులు బనాయించి వారిని రోడ్డున పడేశారని ధ్వజమెత్తారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించి నిత్యవసర వస్తువులు, కరెంటు చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు.తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి డ్వాక్రా సంఘానికి పసుపు కుంకుమ కింద పదివేల రూపాయలు చంద్రబాబు ఇస్తే ఇది అవసరం లేదంటూ జగన్మోహన్ రెడ్డి కోర్టుకు వెళ్లి రద్దు చేయించారని తెలిపారు.ఎన్నికల ముందు ప్రతి సంఘానికి 10 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తామని వాగ్దానాలు చేసిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు లక్షల రూపాయలకు కుదించడం దారుణం అన్నారు.పారిశుధ్య కార్మికులు, అంగన్వాడి కార్యకర్తలు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని న్యాయ పోరాటం చేస్తే వారిపై కేసులు బనాయించి వారి ఉద్యోగాలను తొలగిస్తామని హెచ్చరిస్తూ జీవోలు జారీ చేయడం చూస్తుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అసలు సిగ్గు ఉందా అని ఎద్దేవా చేశారు.5 సంవత్సరాలకే పింఛన్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వయసులో ఉన్న ఏ ఒక్కరికైనా పింఛను ఇచ్చారా అని ప్రశ్నించారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేనేతలకు, చేతివృత్తుల వారికి 50 సంవత్సరాలకే పింఛను చంద్రబాబు ఇచ్చారని గుర్తు చేశారు. మొట్టమొదటగా చంద్రబాబు మహిళల కోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి వారు ఆర్థికంగా ఎదిగేందుకు రుణాలు కూడా మంజూరు చేశారని, అటువంటి డ్వాక్రా సంఘాలను ఈరోజు జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని తెలిపారు.ఆయన చెల్లెలు షర్మిలను చంద్రబాబే కాంగ్రెస్ కు పంపించాడని వైసిపి నాయకులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జగన్ రెడ్డి ఇంట్లో తాత నుంచి మనవడి వరకు 30 పదవులు ఇచ్చిందని అటువంటి పార్టీని జగన్మోహన్ రెడ్డి విస్మరించి ప్రత్యేక పార్టీ పెట్టుకోవడం చూస్తుంటే తల్లి పాలు తాగి రొమ్మును గుద్దినట్లుగా ఉందని ఆరోపించారు.మీ ఇంటిలో అన్నాచెల్లెళ్ల సమస్యలను మా అధినేత చంద్రబాబుపై రుద్దడం మీకు ఎంత మాత్రం తగదని తెలిపారు.మహిళలకు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మేలు జరిగిందా? వైసిపి హయంలో మేలు జరిగిందా అన్న విషయంపై దమ్మuంటే స్థానిక ఎమ్మెల్యే జడ్పీ చైర్మన్ కూడా డిబేట్లు పెట్టాలని దానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఎన్నికల ముందు మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత తన అనుచరులతో విచ్చలవిడిగా నాసిరకం మద్యాన్ని తయారు చేసి వాటిని పేద ప్రజల కు విక్రయిస్తూ వారి ప్రాణాలతో జగన్ రెడ్డి చెలగాటం ఆడారని ఆరోపించారు.మహిళలు మీరు చేసిన ద్రోహాలన్నింటినీ గుర్తుపెట్టుకుని ఉన్నారని వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో నిన్ను చిత్తుచిత్తుగా ఓడించి రాష్ట్రం నుంచి తరిమికొడతారని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

25.01_Thur-Tharanam 1-8.qxd 1/24/2024 8:20 PM Page 5



# రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వన్

నిర్మల్ జనవరి 24(తరణం బ్యూరో) రుణాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ అన్నారుబుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నిర్మల్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ఐకెపి సహాయ సహకారాలతో నూతన కలెక్టరేట్ భవనంలో మెగా రుణ వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ వై.శోభ మహిళా సంఘాల రుణ వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి సంఘం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాలలో అతి తక్కువ మొండి బకాయిలు మరియు అతి ఎక్కువ లింకేజీలతో నిర్మల్ జిల్లా అగ్రస్థానంలో ఉందని తెలియజేశారు సమీకృత వ్యవసాయ విధానాన్ని అవలంబించడం వల్ల ఉన్న ఉపయోగాల గురించి వివరించారు ప్రతి ఒక్కరూ ఆక్వా బిజినెస్ దేశీ పౌల్ట్రీ డైరీ మిల్క్ ట్రాకింగ్ పరిశ్రమ కల్తీ లేని ఉత్పత్తి గురించి అవగాహన కల్పించుకోవాలని బ్యాంకు ద్వారా పొందిన రుణాల ద్వారా వ్యాపార అభివృద్ధిని సాధించాలని కోరారు.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన శోభా మాట్లాడుతూ ప్రతి మహిళా ఒక పారిశ్రామికవేత్తగా మారాలని ప్రతి మహిళ బ్యాంక్ ద్వారా లబ్ధి పొందుతూ పుష్కలంగా ఉన్నటువంటి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు మహిళా సంఘాల గురించి మాట్లాడుతూ తాము ఇచ్చినటువంటి మహిళా సంఘాల రుణాలను ఎటువంటి ఎన్ పి ఏలు లేవన్నారు మొత్తం మీద తెలంగాణ గ్రామీణ బ్యాంకులో 30 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారని అలాగే 30% రుణాలు అన్నీ కూడా మహిళలకు ఇచ్చామని అందులో మొత్తం మీద ఉన్నటువంటి రుణాలలో 30% రుణాలు మహిళా సంఘాలకే ఉన్నాయని తెలియపరిచారుఉదయ్ ఆక్వా ఫార్మింగ్ కంపెనీ ద్వారా ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ కి తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారు రుణాలు అందజేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు ప్రతి మహిళ బ్యాంకు ద్వారా తీసుకున్నటువంటి రుణాలు ద్వారా తమ యొక్క ఆదాయాన్ని పెంపొందించుకోవాలని తద్వారా జిల్లా యొక్క స్థితిగతులను కూడా పెంచాలని కోరారుటి జి బి ఆర్ ఎం రామారావు మాట్లాడుతూ సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు సంవత్సరానికి 1, 456 రూపాయలతో 24 లక్షల ఇన్సూరెన్స్ పొందవచ్చు అని తెలిపారు జిల్లా మొత్తం మీద 31 శాఖల ద్వారా నిర్మల్ జిల్లా మహిళలకు తాము రుణాలు అందజేస్తున్నామని చెప్పారు మహిళలు వాటిని సక్రమంగా వినియోగించుకొని అభివృద్ధిలోకి రావడం మంచి ఆనందాన్ని కలిగిస్తుందని తెలియజేశారు అలాగే క్రాప్ లోన్ సంవత్సరం లోపల తిరిగి చెల్లిస్తే కనీసం సగం వడ్డీ తగ్గుతుందని తెలిపారు.జిల్లా పీడీ డిఆర్డిఏ శ్రీమతి విజయలక్ష్మి గారు మాట్లాడుతూ భీమా మన ధీమా అని సోషల్ సెక్యూరిటీ స్కీం ద్వారా ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ పొందాలని సూచించారు అంకాపూర్ చికెన్ కి ఎలా ప్రసిద్ధి అయిందో అట్లానే ఉదయ్ ఆక్వా ద్వారా మంచి ఆక్వా ఫార్మ్ స్థాపించి ఎక్కువగా మన నిర్మల్ కి ఫిష్ గురించి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆశించారుకార్యక్రమంలో భాగంగా బ్యాంకు చైర్మన్ శ్రీమతి వై శోభ కలెక్టర్ ఆశిష్ సన్మానం చేతుల మీదుగా ఐకెపి మహిళలకు 50 కోట్ల రూపాయల చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో టిజిబి బ్రాంచ్ మేనేజర్స్ రాజశేఖర్ రెడ్డి తదితరులు ఐకెపి ఎపిడి గోవిందరావు డిపిఎం కేక్ గణేష్ ఏపీఎంలు సీసీలు వి ఓ ఏ లు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు



# పేదల సంక్షేమానికి కృషి చేస్తాం

## జిపి భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ జనవరి 24(తరణం బ్యూరో) బడుగు బలహీన పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం జన్నారం మండలంలోని ఇందన్ పల్లి, కవ్వాల్, జన్నారం గ్రామాలలో గ్రామ పంచాయతీ నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ. గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిందనీ ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందె విధంగా కృషి చేస్తామన్నారు. త్వరలో పూర్తి స్థాయిలో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామనీ పేర్కొన్నారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రము అప్పుల పాలయిందని, పోడు భూములకు పట్టాలిస్తామని చెప్పి ప్రజలకు మోసం చేసిందన్నారు. పేద ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం.

## .చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





పఠాన్ చేరు, జనవరి 24 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొంగు ప్రధాన రహదారిపై ఏర్పడిన మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నట్లు మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలతో కలిసి మున్సిపల్ చైర్మన్ టిపిఆర్ సమస్యను పరిశీలించారు. గత కొద్ది రోజులుగా బంధం కొమ్ము నుండి వస్తున్న మురుగునీరు ప్రధాన రహదారిపై చేరుతుండడం మూలంగా తీవ్ర దుర్వాసన వెలువడుతోంది. ఈ నేపథ్యంలో బంధం కొమ్ము నుండి వచ్చే మురికి నీటిని చందానగర్ ప్రధాన కాలువకు అనుసంధానం చేయడం మూలంగా సమస్యను పరిష్కరించవచ్చని చైర్మన్ టిపిఆర్ ఎమ్మెల్యే గాంధీకి సూచించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్ బిజిలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి దివ్యాంగుల సభలో కలెక్టర్ ఆశిష్



నిర్మల్ జనవరి 24(తరణం బ్యూరో)అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగ బుధవారం రోజున నిర్మల్ జిల్లా లోని టీఎన్జీవోభవనంలో నిర్మల్ జిల్లా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు సంబరంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ ప్రారంభించారు దివ్యంగులు ఆత్మ విశ్వాసం తో ముందుకు వెళ్లాలని అని అన్నారు, ప్రతి ఒక దివ్యంగుడు ఆటల్లో గాని, పాటల్లో, చదువులో ముందుకు వెళ్లాలని అన్నారు దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా దివ్యంగుల కు బహుమతులు ప్రదానం చేసినారు నిజమైన దివ్యాంగుల ను గుర్తించి వారికి ఉత్తమ దివ్యాంగుల సర్టిఫికెట్ లు ప్రదానం చేసినారు ఆట పాటలతో దివ్యాంగులు చేసిన డ్యాన్స్ ఆకట్టుకుంది. అలాగే అర్హులైన 8 మంది దివ్యాంగులకు స్కూటీలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో డి డబ్ల్యు ఓ వై పిరమేష్, సిడిపిఓ నాగమణి,స్వాతి,మూర్తి, మధు సుధన్ రెడ్డి, సగ్గాం రాజు, అంగన్వాడీ సిబ్బంది ఆదర్శ దివ్యంగుల ల సంఘము ల అధ్యక్షులు , కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు

# పలువురు టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్లో చేరిక

## డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు..



నిర్మల్ జనవరి 24(తరణం బ్యూరో) నిర్మల్ నియోజకవర్గం లోని పలువురు బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు తెలిపారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. మామడ మండలం ఆదర్శనగర్ గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, కొరటికల్ గ్రామ ఎంపిటిసి సౌజన్య రాజేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు బుధవారం బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కనబడకుండా పోతుందని ఎద్దేవా చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పిన ఆ పార్టీ నాయకుల్లో మార్పు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని తెలిపారు.

# అనౌన్ వాహనాలకు వేలం వేయనున్న..డిసిపి

శేరిలింగంపల్లి, జనవరి 24 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ పరిధిలో సైబరాబాద్ కమిషనరేట్లోని మొయినాబాద్ పీఎస్ గ్రౌండ్స్లో 544 అబాండన్డ్, క్లెయిమ్ చేయని వివిధ రకాల వాహనాలను సేకరించారు.సైబరాబాద్ (మెట్రోపాలిటన్ ఏరియా) పోలీస్ యాక్ట్ 2004 ఆర్, డబ్ల్యు సెక్షన్ యొక్క అధికార అండర్ సెక్షన్ 6(2), 7 ప్రకారం బహిరంగ వేలం వేయాలని ప్రకటించింది. ఈ వాహనాలను హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ 39, 40, 41.ఈ వాహనాలకు సంబంధించి యాజమాన్యం, హైపోథెకేషన్ ఆసక్తి ఉన్న వ్యక్తులు ఎవరైనా అభ్యంతరం కలిగి ఉంటే, నోటిఫికేషన్ తేదీ నుండి ఆరు నెలల వ్యవధిలో పోలీసు కమిషనర్, సైబరాబాద్ కమిషనరేట్లో దరఖాస్తు చేసి, తమ వాహనాలను క్లెయిమ్ చేయవచ్చు, లేని పక్షంలో వదిలివేయబడిన, క్లెయిమ్ చేయని వారు వాహనాలను బహిరంగ వేలం నిర్వహిస్తారు.వాహనాల వివరాలు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ గ్రౌండ్లో ఎన్.వీరలింగం, ఎమ్.టి.ఓ-2, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఫోన్ నెంబర్ 9490617317, సైబరాబాద్ పోలీసుల అధికారిక వెబ్సైట్లో %ఘఘ.ఎఎవతీ-ఖఘఎజాశీశ్రీఅఎవ.ప్రశీజ.అఅ

# మేను ప్రకారం భోజనం పెట్టాలి అంగన్వాడి సెంటర్ తనిఖీ



## సి డి పి వో సరిత

ఖానాపూర్ జనవరి 24(తరణం బ్యూరో) ఖానాపూర్ మండలంలోని రాజోల శివారులో గల బిల్లు నాయక్ తండ బావా పూర్ దేశనాయక్ తాండ అంగన్వాడి సెంటర్లను సిడిపిఓ ఏ సరిత సూపర్వైజర్ శ్రీలతలు తనిఖీ చేశారు బుధవారం సెంటర్లలో రిజిస్టర్లలో పిల్లల ఆదర్శ శాతాన్ని గమనించారు ప్రతిరోజు పౌష్టికమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని సెంటర్ రోజు నడిపించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు విద్యార్థులు పాల్గొన్నారు

# ఆడుదాం ఆంధ్రా ఫైనల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడా వేంకట మల్లికార్జున్ రెడ్డి

రాజంపేట.జనవరి.24 (తరణం ప్రతినిధి)ఆడుదాం ఆంధ్ర ఫైనల్ పోటీలను బుధవారం రాజంపేట శాసనసభ్యులు మేడా వేంకట మల్లికార్జున రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రీడలను నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి క్రీడాకారుల ప్రతిభను వెలికితీస్తున్నారని చెప్పారు. కావున క్రీడల్లో పాల్గొన్న వారందరూ కూడా వారి వారి సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. గెలిచినా ఓడిన అందరూ సమానమేనని అన్నారు. ప్రస్తుతం రాజంపేటలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర వాలీబాల్ పోటీల్లో రాజంపేట, నందలూరు జట్లు ఫైనల్ కు చేరుకున్నాయని, అదేవిధంగా బాలికల కబడి పోటీల్లో నందలూరు, రాజంపేట జట్లు ఫైనల్ కు చేరుకున్నాయని, బాలుర కబడ్డీ పోటీల్లో అస్తవరము, సుండుపల్లె జట్లు ఫైనల్ కు చేరుకున్నాయని చెప్పారు. ఈ పోటీల్లో విజేతలు గా నిలిచిన జట్లు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామకృష్ణారెడ్డి, శామీర్ భాష, ఎమ్మార్వో సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎంపీడీవో ఫణి రాజకుమారి, మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



25.01_Thur-Tharanam 1-8.qxd 1/24/2024 8:20 PM Page 6



# ఎస్ ఎస్ ఎఫ్ ద్వారా నిర్మిస్తున్న దేవాలయాల పరిశీలన



(అనకాపల్లి.జనవరి24, తరణం (ప్రతినిధి)యలమంచిలి సబ్ డివిజన్ లో తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో "సమరసతా సేవా ఫౌండేషన్"ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న రాంబిల్లి మండలం,కొత్తపేట రెల్లి కాలనీలో శ్రీ దుర్గాదేవి ఆలయం,మునగపాక మండలం తిమ్మరాజుపేట ఎస్ సి కాలనీ శ్రీ నూకాంబికా ఆలయం, యలమంచిలి అయోధ్యపురి కాలనీ శ్రీ సీతారాముల ఆలయాలను "సమరసతా సేవా ఫౌండేషన్"

ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారకులు ఆడారి గంగాధర్,అనకాపల్లి జిల్లా దేవాలయాల ప్రముఖ్ పాకలపాటి అరవిందరాజు, ధర్మ ప్రచారకులు నక్కా సత్యన్నారాయణ, యలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు సందర్శించడం జరిగింది .సర్వే రిపోర్ట్, కమిటీ రిజిస్ట్రేషన్ వివరాలు,మినిట్స్ బుక్ మరియు బిల్ బుక్స్ పరిశీలించటం జరిగింది. దేవాలయాల కమిటీ సభ్యులు లతో మాట్లాడారు.తొందరగా నిర్మాణం పూర్తి చెయ్యాలని , మినిట్స్ బుక్కురసీదు బుక్కు లను ఎప్పటికప్పుడు రాసిన వివరాలు బద్రపరచాలని వారం వారం భజన,ప్రతీ పౌర్ణమికి సామూహిక హారతి నిర్వహించాలని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ కాంద్రేగుల జగన్,దేవాలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మూగజీవాల పట్ల ప్రేమ, దయ, కరుణ చూపాలి

**-ఎస్.పి.సి.ఎ. జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో.**

**. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**-ఈ నెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగే జంతు సంక్షేమ పక్షోత్సవాలను విజయవంతం చేయండి**



కడప, జనవరి 24 (తరణం బ్యూరో): ప్రతి ఒక్కరూ మూగజీవాల పట్ల ప్రేమ, దయ, కరుణ చూపేలా సమాజంలో అవగాహన పెంచాలని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన ఎస్.పి.సి.ఏ. జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లాలో నిర్వహిస్తున్న "జంతు సంక్షేమ పక్షోత్సవాల" ను విజయవంతం చేయాలన్నారు. అందులో భాగంగా గోశాలల సందర్శనతో పాటు పాఠశాలలందు కైండ్ నెస్ క్లబ్బులు, జంతువుల పట్ల దయతో వ్యవహరించడం వంటి అంశాలపై అవగాహన పెంపొందించేందుకు విద్యార్థులకు క్విజ్, వకృత్వపు పోటీలు నిర్వహించాలన్నారు.ఫిబ్రవరి



14వ తేదీన వసంత పంచమి రోజున జీవ జంతు కళ్యాణ్ దివస్ కార్యక్రమాన్ని అన్ని కార్యాలయాల్లో నిర్వహించాలన్నారు. ఎస్ పి సి ఏ చట్టం ప్రకారం... జంతు సంరక్షణతో పాటు, పశు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జంతువుల పట్ల ప్రతి ఒక్కరూ కరుణ చూపించాలని, ఈ విషయంలో సమాజంలో ప్రతి ఒక్కరిలో అవగాహన పెంచాలన్నారు. చిన్నతనం నుండే జంతువుల సంరక్షణపై పాఠశాల స్థాయి పిల్లల్లో అవగాహన పెంచాలన్నారు. ప్రతి ఒక్కరూ మూగజీవాల పట్ల ప్రేమ, దయ, కరుణను చూపించాలన్నారు. ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల సమన్వయంతో గోశాలల ఏర్పాటు, జంతువుల హింసను అరికట్టడం, అటవీ రహదారుల పక్కన నీటి తొట్లను ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టన్నారు. జిల్లాలో అటవీ సమీప ప్రాంతాల్లోని పొలాల్లోకి కొండ ఆవులు చొరబడకుండా చర్యలు చేపట్టి.. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చేయాలని పశుసంవర్ధక, అటవీ శాఖల అధికారులను ఆదేశించారు.ఎక్కడా కూడా రోడ్లపై పశువులు, జంతువులు ప్రమాదాల బారిన పడటం, చనిపోడం జరగకూడదన్నారు. అలాంటి సంఘటనలు ఏవైనా ఉంటే.. వివరాలు సేకరించి పోలీస్, పంచాయతీ శాఖ అధికారులు నివేదికలు తయారు చేసి అందజేయాలన్నారు. రోడ్డు మీద పశువులు, జంతువులు ప్రమాదానికి గురికాకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో.. కడప నగర నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, ఏఎస్పీ తుషార్ డూడీ, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిపివో ప్రభాకర్ రెడ్డి, డీఈవో రాఘవ రెడ్డి, డిటీసీ మీరా ప్రసాద్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా.శారదమ్మ, దిశ డిఎస్పీ రమాకాంత్, ఏడీలు డా. నేతాజీ, డా.అనుపమ, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా చర్యల పటిష్టంతో పాటు కఠినంగా వ్యవహరించాలి

**-జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**



కడప, జనవరి 24 (తరణం బ్యూరో ) : రోడ్డు భద్రత చర్యలను పటిష్టం చేసేందుకు అధికారులు కఠినంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీసీ హాలులో.. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ వి.విజయ్ రామరాజు తోపాటు కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, ఏఎస్పీ తుషార్ డూడీ, కమిటీ మెంబర్ కన్వీనర్, డిటీసీ మీరా ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో.. రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న రహదారులపై పోలీస్ మరియు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద సిసి కెమెరా లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని, అలాగే.. మలుపుల వద్ద బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్ లో వచ్చే డ్రైవర్లకు అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే



అథారిటీ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో.. 108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబందిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో ఎన్ఫోర్స్ మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలన్నారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, బస్సులు, ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్, పోలీసు శాఖల ఆధ్వర్యంలో అంతర్ జిల్లా సరిహద్దుల చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు ఫైల్ చేయాలన్నారు.ప్రయివేటు, ట్రాన్స్పోర్టు వాహనాల వేగాన్ని నియంత్రించేలా, అలాగే.. ఫోర్ లైన్ రోడ్లలో కుడివైపు లైన్ లో మాత్రమే వాహనాలు వెళ్లేలా.. వాహనదారుల్లో అవగాహన కల్పించాలన్నారు. అలాగే.. అన్ని విద్యా సంస్థల్లో రహదారుల భద్రతకు అవసరమైన నియంత్రణ చర్యలు, అత్యవసర సహాయక చర్యలు, నియమ నిబంధనలు మొదలైన వాటిపై అవగాహన కల్పించాలన్నారు. యువతకు బైకులు, కార్లను ఇచ్చే తల్లిదండ్రులు కూడా అతి వేగం, రోడ్లపై బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచిస్తూ.. రోడ్డు భద్రతా, ప్రమాదాలను అరికట్టడంలో తల్లిదండ్రులు సామాజిక బాధ్యతను స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతా సమన్వయ డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్, ఆర్ అండ్ బి ఎస్.ఇ. మహేశ్వర్ రెడ్డి, డిఇ మాధవి, ఆర్ అండ్ బి (ఎన్ హెచ్ డివిజన్)ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా. నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, పీఆర్, కమిటీ సభ్యులైన రోడ్ సేఫ్టీ ఎన్జీవో, మానవతా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యుత్ శాఖల ఎస్.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హై వేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు, రోడ్ సేఫ్టీ డి.ఎస్.పి, ఐరాడ్ జిల్లా కోఆర్డినేటర్, రోడ్డు భద్రత ఎన్.జి.ఓ.ల అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఆసరా- పొదుపు సంఘాలకు బాసట.

**- నాలుగో విడత వైయస్సార్ ఆసరా సదస్సులో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి**



రామాపురం జనవరి 24 తరణం విలేఖరిపాదయాత్రలో ఇచ్చిన మాటను సంపూర్ణంగా సీఎం జగన్ అమలు చేశారని రాయచోటి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రామాపురంలో జరిగిన సదస్సులో మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆసరా పొదుపు సంఘాలకు బాసటగా నిలుస్తోందని అని అన్నారు.రాయచోటి నియోజకవర్గం లో నాలుగు విడతలో 108 కోట్ల రూపాయలు మాఫీ అయింది అని అన్నారు. డ్వాక్రా రుణాలను నాలుగువిడతలుగా మాఫీ చేస్తామని చెప్పి నేటికి సంపూర్ణంగా ఆ హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకున్నారన్నారు అని అన్నారు. రామాపురం మండలంలో వైఎస్ఆర్ నాల్గవ విడత క్రింద 479 సంఘాలకు రూ 3.26 కోట్లు లబ్ది చేకూరిందన్నారు.జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ది పొందారని అన్నారు..రాష్ట్ర వ్యాప్తంగా రూ.2.50లక్షల కోట్ల నిధులను వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రభుత్వం అందించిందన్నారు. అమ్మఒడి కి రూ 30 వేల కోట్లు,చేయూత కు రూ 25 వేల కోట్ల నిధులును సీఎం జగన్ అందించారన్నారు. పెన్షన్ల కోసం రూ 1 లక్ష కోట్లను జగన్ ప్రభుత్వం వ్యయం చేయడం ఒక రికార్డ్ అని అన్నారు.33 లక్షల మందికి పక్కా గృహాలు ను మంజూరు చేశామని ,ఒక రాయచోటి నియోజక వర్గంలోనే 20 వేలకు పైగా పక్కా గృహాలు మంజూరు అయ్యాయని,93 జగనన్న కాలనీలు నిర్మితమవుచున్నాయన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ ఉచిత విద్యుత్ 108,104 ,ఫీజు రీయంబర్స్ మెంట్ తదితర ఎన్నో పథకాలు ను పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. నాలుగన్నరేళ్ల కాలంలోనే సీఎం జగన్ సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ, అమ్మఒడి, చేయూత, ఆసరా విద్యాదీవెన, వసతి దీవెన తదితర పథకాలును అమలు చేశారన్నారు.జగన్ వైపు ధర్మం, న్యాయం ఉన్నాయని,సీఎం జగన్ కు ప్రజలందరూ అండగా నిలవాలన్నారు.జగన్ ను మళ్లీ సీఎం అయ్యేందుకు ఆశీర్వదించాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నాలుగన్నరేళ్ల పాలనలో 99 శాతానికి పైగా హామీలను నెరవేర్చి మాటమీద నిలబడే వ్యక్తిగా పేరొందా రన్నారు. రామాపురంలో ప్రభుత్వ ఐ టి ఐ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు.మీబిడ్డగా,తమ్ముడిగా,అన్నగా,ఒక సేవకుడిగా కుటుంబ సభ్యుడి వలే తోడుంటానని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.నియోజక వర్గంలోని ప్రతి చెరువును కృష్ణా జలాలతో నింపుతామని మరోమారు శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.. ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవకే తన జీవితం అంకితమని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.నియోజక వర్గ ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తున్నామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా నియోజక వర్గంలోని ప్రతి ఇంటినీ సందర్శించడం జరిగిందన్నారు.కోవిడ్ ఆసుపత్రిలోనే సైతం ఉండి రోగులకు తోడుగా నిలిచామన్నారు. రూ 30 లక్షల సొంత డబ్బులతో నియోజక వర్గంలోని ప్రతి ఇంటికీ ఆనందయ్య మందును పంపిణీ చేశామన్నారు.జగన్ పాలనలో పేదరికం తగ్గిందన్నారు. .రూ 5 లక్షల ఆరోగ్యశ్రీ పరిమితి ని రూ 25 లక్షలకు పెంచడం ఒక రికార్డు అని అన్నారు.ముఖ్యమంత్రి జగనన్న తమ జీవితాలలో వెలుగులు నింపుచున్నారని,వారి మేలు మరువలేమంటూ డ్వాక్రా అక్క చెల్లెమ్మలు జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసారు. జై జగనన్న అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.సమస్యల పరిష్కారం కోసం శ్రీకాంత్ రెడ్డి ప్రజలతో మమేకమై సమస్యలను అడిగితెలుసు కున్నారు. సమస్యల పరిష్కారానికి చొరవచూపడంపై గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గడికోట జనార్దన్ రెడ్డి, జెడ్ పి టి సి మాసన వెంకట రమణ,మాజీ రెస్కో చైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపువిశ్వనాథ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి,ఆదినారాయణ రెడ్డి,వైస్ ఎంపిపిలు రవిశంకర్ రెడ్డి, బాబు,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, సర్పంచులు నాగభూషణ రెడ్డి,వెంకట రెడ్డి, ఆంజనేయులు, శివయ్య, ఆయూబ్,వెంకట్రామి రెడ్డి, రామాంజులు,మునీర్ బాష, ఎంపిటిసి రేఖం నారాయణ, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి,మాజీ సర్పంచ్ లు రాజారెడ్డి ,మురళీ మోహన్ రెడ్డి మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు.

# ధిన్నెపాడుగ్రామంలోప్రభుత్వ భూమిలో దర్జాగా జెసిబి లతో చదును చేస్తున్న ఆక్రమణదారులు

**తమ భూములకు దారి లేకుండా చూస్తున్నారని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు**

అన్నమయ్య జనవరి 24 (తరణం బ్యూరో)అన్నమయ్యజిల్లా రాయచోటి నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లి మండలంలో వున్న ధిన్నెపాడు గ్రామంలో 123 సర్వే నెంబరు గల ప్రభుత్వ భూమిలో ఆక్రమణదారులు జేసి బి ల తో దర్జాగా చదును చేస్తున్నారని,తద్వారా తమ భూములలోకి వెళ్లడానికి దారులు లేకుండా పెద్దపెద్ద బండరాళ్లతో మూసేస్తున్నారని స్థానికులు బుధవారం లక్కిరెడ్డిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.వివరాల్లోకి వెళితే దిన్నె పాడు గ్రామానికి చెందినపఠాన్ దర్బార్, పఠాన్ ఖదీర్ డీకేటి భూములు కొనుగోలు చేసి పక్కనే ఉన్న 123సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిని జెసిబిలతో చదును చేసి కలుపుకుంటన్నారని,తద్వారా తమ భూములలోకి దారులులేకుండా పోయాయని తమకు భూముల లోకి దారి వదలాలని అడిగిన వదిలేది లేదు మీకు దిక్కున్నచోట చెప్పు కోండి అని దౌర్జన్యానికి దిగుతున్నారని తెలిపారు . స్థానికులు రామిశెట్టి వెంకటరమణ సంగారపు మంగమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు



తెలిపారు.సంబందిత అధికారులు తమ భూముల ను పరిశీలించిఆక్రమణదారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోండి..

## కలెక్టర్ హరి నారాయణన్





నెల్లూరు జనవరి 24(తరణం బ్యూరో )రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవసరమైన రోడ్డు భద్రత చర్యలు సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.తొలుత రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను డిటిసి చందర్ వివరించారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 50 శాతం పైగా యువత మృత్యువాత పడుతుందని, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో అన్ని కళాశాలలు, హై స్కూల్ లలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చందర్ చెప్పారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లను క్షుణ్ణంగా పరిశీలించి సిగ్నల్స్ ఏర్పాటు, హైమాస్ట్ లైట్లను అమర్చలే చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నందున ప్రమాదాలు జరగకుండా సైన్ బోర్డులు, డేంజర్ గుర్తులు, డైవర్షన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న బుజబుజ నెల్లూరు, మనుబోలు సమీపంలోని బద్వేల్ క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదాల నివారణకు లైట్లు బ్లింకింగ్ చేయడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. నెల్లూరు నగరంలోని ట్రాఫిక్ పోలీసులకు జాకెట్లు, గ్లౌజులు, ఎయిర్ ప్యూరిఫైయర్లను అందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డ్ అవర్ లో బాధితుడికి సహాయ సహకారాలు అందించి కాపాడిన వారికి ప్రోత్సాహకంగా గుడ్ సమారిటరన్ అవార్డు కింద రూ 5000 నగదు బహుమతి, సర్టిఫికెట్ను అందజేయాలని, దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. రిపబ్లిక్ డే రోజున ఇద్దరికీ ఈ అవార్డు అందించేలా చర్యలు చేపట్టాలని డిటిసి చందర్ ను ఆదేశించారు. రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తప్పకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ శ్రీ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. పొదలకూరు-రాపూరు, పొదలకూరు- నెల్లూరు, మర్రిపాడు- ఆత్మకూరు రహదారిపై సమీప గ్రామాల ప్రజలు తమ పశువులను వదులుతున్నారని, దీంతో వాహనాలకు పశువులు రాత్రి సమయాల్లో కనిపించకుండా ఉండడం, అడ్డుగా రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్పీ చెప్పారు. పలుమార్లు అవగాహన కల్పించినప్పటికీ రోడ్డుపైకి పశువులను వదులుతున్నారని చెప్పారు. పశువుల నుంచి ప్రమాదాలు జరగకుండా రేడియం పెయింటింగ్ ను పశువులకు పూస్తే రాత్రి సమయాల్లో ప్రమాదాలను నివారించవచ్చని, ఈ దిశగా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లపైకి పశువులను వదులుతున్న యజమానులపై కూడా చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ చెప్పారు. ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని సాయిబాబా గుడి కూడలి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటి నివారణ కు తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఈసారి ప్రమాదాలు జరిగితే ఎన్ హెచ్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిటిసి చందర్, నేషనల్ హైవేస్ పిడి దేవేష్ గోయల్, ట్రాఫిక్ డిఎస్పి సుబహాన్, ఎన్ హెచ్ ఆర్ అండ్ బి డిఇఇ అనిల్ కుమార్ రెడ్డి, ఆర్టీవో సుధాకర్ రెడ్డి, డిఎంహెచ్ఓ ఖాదర్ వలీ, డీఈవో గంగా భవాని, డిప్యూటీ సిటీ ప్లానింగ్ ఆఫీసర్ దేవి కుమారి, మున్సిపల్ ఎస్ఈ సంపత్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ గంగాధర్, ప్రజా రవాణా అధికారి శేషయ్య, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మురళీమోహన్, బాల మురళీకృష్ణ, రాంబాబు, వై వి పూర్ణచంద్రరావు, స్వప్నిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకుల సమస్యలపై యోగివేమన యూనివర్సిటి ఉపకులపతికి వినతి



కడప, చిన్న చౌక్, జనవరి-24-(తరణం విలేఖరి)-దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని అధ్యాపకుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వకళాశాలల అధ్యాపకుల సంఘం (జి.సి.టి.ఏ) అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, నీలయ్య యోగివేమన యూనివర్సిటీ కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య రఘుబాబుకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాకార్యదర్శి నీలయ్య మాట్లాడుతూ ప్రతి మూడుసంవత్సరాలకు ఒకసారి అధ్యాపకుల మూల్యాంకన వేతనాలను పెంచవలసి ఉన్నప్పటికీ నేటివరకు దాదాపు ఆరుసంవత్సరాలనుంచి ఎటువంటి పెంపుదలకు నోచుకోలేదని అన్నారు. అంతేకాకుండా జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ విద్యార్థులకు నిర్వహించే ప్రయోగ పరీక్షలను ఎక్స్టర్నల్ ఎవల్యుయేటర్ పర్యవేక్షణలో నిర్వహించాలని అన్నారు. అంతేకాకుండా విద్యార్థుల, అధ్యాపకుల పనిఒత్తిడి దృష్టిలోఉంచుకొని సంక్రాంతి సెలవులను ఈనెల 13 నుంచి 21 వరకు పొడిగించాలని అన్నారు. జి.సి.టి.ఏ జోనల్ అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కడపనగరంలోని స్వయంప్రతిపత్తి కళాశాలలోపనిచేసే అధ్యాపకులకు యూనివర్సిటీ పరీక్షపత్రాల మూల్యాంకనంలో అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థికకార్యదర్శి రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం





కడప జనవరి 24 (తరణం బ్యూరో) : శ్రీయుత జిల్లా కలెక్టరు, వై.యస్.ఆర్. జిల్లా వారి ఆదేశానుసారం జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి, వై.యస్.ఆర్ జిల్లా వారి ఆధ్వర్యంలో సమగ్ర బాలల పరిరక్షణ విభాగము, వై.యస్.ఆర్. జిల్లా వారు జనవరి 24, 2024 జాతీయ బాలికా దినోత్సవమును డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, కడప నందు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి శ్రీమతి. డి.శ్రీలక్ష్మి, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి, వై.యస్.ఆర్ జిల్లా వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు వారు మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని, తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నతమైన చదువులు చదివి గొప్ప పదవులు అధిరోహించాలని, ఉన్నతమైన స్థానానికి ఎదగాలని, అంతేకాకుండా బాలికలందరూ తమ చదువు మీద శ్రద్ధపెట్టి చదవడం ద్వారా తల్లిదండ్రుల నమ్మకాన్ని పొందాలని అప్పుడే వారు బాల్యవివాహాలు చేయకుండా ఉంటారని, కుటుంబంలో తల్లిదండ్రులు అబ్బాయి అమ్మాయి అని వివక్షత లేకుండా ఇద్దరిని సమానంగా చూడాలని తెలిపారు. ప్రస్తుతం కరోన దృష్ట్యా పిల్లలందరికీ దూర మాధ్యమాల ద్వారా తరగతులు వింటూ మరియు చూస్తునప్పుడు ప్రకటన రూపంలో వచ్చే వాటికి ఆకర్షితులు కాకుండా చదువు మీద శ్రద్ధ వహించి ప్రతిఒక్క బాలిక మరియు బాలుడు చదువుకోవాలని తెలిపారు. సమాజంలో ఆడపిల్లలు, మగ పిల్లలు సమానమేనని, ఆడపిల్లల పట్ల వివక్షత ఉండకూడదని, సమాజంలో ఆడపిల్లల పాత్ర చాలా ఉంది కాబట్టి రోజురోజుకు తగ్గిపోతున్న శిశు లింగ నిష్పత్తిని పెంచడం కోసం భారత ప్రభుత్వం బేటి బచావో %--% బేటి పడావో పథకమును 22.01.2015వ తేదిన ప్రారంభించింది అని తెలిపారు. అంతేకాకుండా బాలల సమస్యలకు, మహిళల సమస్యలకి ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి. జ్యోతిర్మయి, ప్రిన్సిపాల్ వారు మాట్లాడుతూ బాలికలు ఉన్నత విద్య చదువుకోవడం వలన మహిళా సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు. పిల్లలు సోషియల్ మీడియా ద్వారా మంచిని మాత్రామే గ్రహించాలని, చెడు మార్గాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ. సుబాష్ యాదవ్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి, వై.యస్.ఆర్ జిల్లా వారు మిషన్ వాత్సల్య ద్వారా రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లలకు అందిస్తున్న సేవల గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడమైనది. తదుపరి వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన బాలికలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమము నందు గురుకుల పాఠశాల బాలికలు, సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగము యొక్క సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమము.




కమలాపురం, జనవరి 24(తరణం విలేఖరి)కమలాపురం సిఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ ఆర్ ఎమ్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా .పల్లా కృష్ణ మాట్లాడుతూ జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24 తేదీ జరుగుతుంది. దీని ముఖ్య ఉద్దేశం బాలికలను అన్ని రంగాల్లో సామర్థ్యం పెంపొందించే విధంగా ప్రోత్సహించడం, వారి అస్థిత్వాన్ని కాపాడుకుంటూ ధైర్య సాహసాలతో ముందుకు సాగేలాగా తీర్చి దిద్దడం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కమిటీ కోఆర్డినేటర్ ప్రవల్లిక మాట్లాడుతూ నేటి సమాజంలో బాలిక బాలుర నిష్పత్తి తగ్గిపోతున్నందున వారు శారీరకంగా, మానసికంగా బలవంతులు కావాలని తెలియజేశారు. విద్యతో పాటు విభిన్న అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డి.వినయ్ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జనవరి 27న రా కదలిరా



ఒంటిమిట్ట జనవరి 24 తరణం విలేఖరి జనవరి 27 శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పీలేరు లో రా కదలిరాలి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఒంటిమిట్ట టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు అన్నారు. ఆయన బుధవారం ఒంటిమిట్టలో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వంటిమిట్ట మండలానికి,రాజంపేట నియోజకవర్గం నాయకుడు గంటా నరహరి 120 కార్లు మరియు 20బస్సులను ఏర్పాటు చేశారన్నారు. టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు.

# 28నయుఇసిడబ్ల్యుయు రాష్ట్ర రెండవ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ.

## సిఐటియు




కడప జనవరి 24 (తరణం విలేకరి)కడప నగరంలోని సిఐటి జిల్లా కార్యాలయంలో పోస్టర్ఆవిష్కరణ జరిగిందినెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 28న యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (యుఇసిడబ్ల్యుయు) రాష్ట్ర రెండవ మహాసభ నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ఈ మహాసభకు జాతీయ నాయకులు ఎస్.రాజేంద్రన్, సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎవి. నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు, రాష్ట్ర జెఏసినాయకులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులు మాట్లాడుతూ గడిచిన 20 సంవత్సరాలుగా సంస్థలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలన్న ప్రధాన డిమాండ్పై మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వాచ్మెన్లుగా, షిఫ్టు ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారికి, నూతనంగా విధుల్లో చేరిన వారికి పాత వారితో సమానంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిస్కౌంట్ జిల్లా అధ్యక్షులు శివశంకర్ మాట్లాడుతూ సంస్థలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే విధమైన ప్రణాళిక రచన, ఉద్యమ రూపకల్పన ఈ మహాసభలో చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసి కొండయ్య రియాజ్, సురేంద్ర ,శివప్రసాద్, నందీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేడు స్వామి వారి పౌర్ణమి కళ్యాణం



ఒంటిమిట్ట జనవరి 24 తరణం విలేఖరి ఆంధ్ర భద్రాద్రిగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో గురువారం పౌర్ణమి సందర్భంగా సీతారాములకు పౌర్ణమి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ డిప్యూటీ ఈవో నటేష్ బాబు తెలిపారు. ఆయన ఒంటిమిట్టలో బుధవారం మాట్లాడుతూ ప్రతి నెల స్వామివారికి పౌర్ణమి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని, భక్తులు కళ్యాణానికి హాజరై స్వామివారి కృప పొందాలని కోరారు.

25.01_Thur-Tharanam 1-8.qxd 1/24/2024 8:20 PM Page 8



# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పక్కా ఏర్పాట్లు చేయండి

### -జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్



కడప, జనవరి 24 (తరణం బ్యూరో): 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై అదనపు ఎస్పీ కృష్ణారావు,డిఆర్వో గంగాధర్ గౌడ్ ..లతో కలసి అన్ని శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ..ఈ నెల 26న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో.. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీటిని సరఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని కడప మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలని డిఆర్డీఏ, డ్వామా, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, డియంహెచ్ఓ, మెమ్మా, ఐసిడిఎస్, అగ్రికల్చర్, పంచాయత్ రాజ్,హౌసింగ్,విద్యా శాఖ,విద్యుత్, ట్రాన్స్పోర్ట్, అనిమల్ హస్బండరి, ఫారెస్ట్,పోలీస్, ఫైర్,స్పోర్ట్స్ డెవలప్మెంట్,సెరి కల్చర్,హాండ్లుమ్స్ తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. పెరేడ్ మైదానంలో రంగు కాగితాలు, పూల అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో మధుసూదన్, డ్వామా పీడి యదుభూషన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నాగరాజు,డిపివో ప్రభాకర్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, బిసి కార్పొరేషన్ ఈడి డా. బ్రహ్మయ్య, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, డీఈవో రాఘవరెడ్డి,జడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు,సర్వ శిక్ష అభియాన్ ప్రభాకర్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని లాభాల బాటలో నడిపించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశంలో జేసీ జి.గణేష్ కుమార్



కడప, జనవరి 24 (తరణం బ్యూరో): వ్యవసాయ, అనుబంధ రంగాలను మరింత లాభాల బాటలో నడిపించి.. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలని.. జేసీ జి. గణేష్ కుమార్.. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో.. రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ పి. శివ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జేసీ గణేష్ కుమార్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, డిసిసి బ్యాంకు చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాణి,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాల ద్వారా.. రైతులకు విస్తృతమైన సేవలు అందివ్వాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ప్రోత్సహకాల కారణంగా సాధారణ సాగుబడి విస్తీర్ణ లక్ష్యాన్ని అధిగమించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి రబి సీజన్లో సాధారణ సాగు విస్తీర్ణం 1.49 లక్షల హెక్టార్లకు గాను 99,230 హెక్టార్లలో సాగు చేయడం జరిగిందన్నారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి రబి సీజన్లో ఈ క్రాప్ నమోదు కింద 97.92 శాతం నమోదైనట్లు తెలిపారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ రబి సీజన్లో 2,28,530 మంది రైతులకు గాను 81 శాతం క్రాప్ లోన్, టర్మ్ లోన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2022 సం.గాను క్రాప్ ఇన్సూరెన్స్ కింద 78,659 రైతులకు వెదర్ బేస్డ్ స్కీం కింద 2035046987 రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారురాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తోందన్నారు గ్రామాల వారీగా.. ఆర్బికేల పరిధిలో వ్యవసాయ సహాయకులు సీజన్ వారీగా ఆయా ప్రాంతాల్లో పండించే పంటలు, వాటికి ఆశించే చీడపీడలు, తెగుళ్ల నివారణ, ఆయా పైర్లకు అందాల్సిన పోషక విలువలు, ఎరువుల వాడకం మొదలైన ప్రక్రియల నిర్వహణపై.. ముందస్తుగా రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేసారు. రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్మెన్ పి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రైతుల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన కొనసాగుతొందన్నారు.రైతులకు సబ్సిడీ కింద పనిముట్లు సరఫరా కొరకు వైయస్సార్ జిల్లా ద్వారా వ్యవసాయ శాఖ కమిషనర్ కు ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారుఅంతకు ముందు.. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ శాఖల శాఖలు సాధించిన ప్రగతిని, ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలను, ఆర్బికేల సేవలను సమావేశంలో వివరించారు. జిల్లా వ్యాప్తంగా.. ఇప్పటికే నిర్వహించిన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాలలో చర్చించిన అంశాల ప్రతిపాదనలను, గత జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశంలో బోర్డు సభ్యుల నివేదికలను.. పరిశీలించిన బోర్డు వాటిని ఆమోదం తెలపడం జరిగింది. అలాగే.. గత సంవత్సరం డిసెంబర్ నెల అందు కురిసిన అధిక వర్షాలకు జిల్లా నందు 7521 మంది రైతులకు 4275.488 హెక్టాలలో వివిధ రకాల పంటలు నష్టం జరిగిందని ఇందుకుగాను రూ 7.01 కోట్ల నష్టపరిహారం అవసరమని ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారుగత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన.. పలు అంశాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు వివరణలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, ఎపిఎంఐపీ పీడి రవీంద్రరెడ్డి, సీఎంఎన్ఎఫ్ (ప్రకృతి వ్యవసాయం) డిపిఎం రామకృష్ణ, ఆత్మ పీడి విజయ కుమారి, డీసిఓ సుభాషిణి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, మైనర్ ఇరిగేషన్ అధికారులు, పట్టు పరిశ్రమ శాఖ ఎడి శ్రీనివాసుల రెడ్డి, ఉద్యానశాఖ, మత్స్యశాఖ, సహకార, సివిల్ సప్లై, వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### -గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా.





కడప, జనవరి, 24 (తరణం బ్యూరో) : ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి అంజాద్ బాష అన్నారు.బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా...40 వ డివిజన్ కార్పొరేటర్ ఆర్. బలస్వామి రెడ్డి ఆధ్వర్యంలో మరియపురం పరిధిలోని స్టేట్ బ్యాంక్ కాలనీ సమీపంలోని పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. తొలుత హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వద్ద నుండి ప్రారంభించారు. 150 వరోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా కు 40 డివిజన్ పరిధిలోని కాలనీవాసులు, అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు పూలమాలలతో, బాణసంచాతో ఘనంగా సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి పేదల కష్టాలు తెలుసుకొని వారి సంక్షేమం కొరకు నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉన్నా ఇంత గొప్పగా పేదల గురించి ఆలోచించి సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. సంవత్సరంలో ప్రతినెల క్యాలెండర్ పద్ధతిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నూతన సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను ఇంటి ముంగిటకు చేర్చామన్నారు. గత ప్రభుత్వాలు అవ్వతాతల గురించి ఆలోచన చేయలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవ్వ తాత ముఖంలో చిరునవ్వు చూడాలని ప్రతినెల ఒకటో తేదీ ఉదయాన్నే తెల్లవారుజామునే ఇంటి తలుపుతట్టి వృద్ధాప్య పెన్షన్ అందజేస్తున్నామని తెలిపారు. అర్హత ఉండి ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాలు కోల్పోయి ఉంటే వారికోసం జగనన్నకు చెబుతాం కార్యక్రమాన్ని నిర్వహించి తిరిగి వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిండు దీవెనలు అందించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఏదో ఒక పథకం ద్వారా ప్రతి గడపకు లబ్ది చేకూరిందని ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు:- 1)షేక్ నసీం అనే మహిళ తన కుటుంబానికి ఎంతో లబ్ది చేకూరిందని వృధ్యాప్య పింఛన్ కోసం దూర భారం వెళ్లే వారిమని ఇప్పుడు వాలంటీరు వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే తెచ్చి ఇస్తున్నారని హర్షం వ్యక్తం చేసింది. అలాగే జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న అమ్మ ఓడి, వైఎస్ ఆర్ పింఛన్ కానుక, వైఎస్ ఆర్ ఆసరా, వైయస్సార్ సున్నా వడ్డీ పథకాల ద్వారా రూ. 1 లక్షల 80 వేల 160 లు లబ్ది పొందామని ఈ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ బాసటగా ఉంటామని ఆనందం వ్యక్తం చేసింది2)ఎం. మేరీ అనే మహిళ మన జిల్లా ముద్దుబిడ్డ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి మా కుటుంబానికి లబ్ది చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేసింది. ఇందులో జగనన్న అమ్మ ఓడి, వైఎస్ ఆర్ పింఛన్ కానుక, వైఎస్ ఆర్ సున్నా వడ్డీ వంటి పథకాల ద్వారా రూ. 1 లక్ష 65 వేల 143 లు లబ్ది చేకూరిందని దీంతో మా కుటుంబం అంతా సంతోషంగా ఉన్నామని, మా చల్లని దీవెనలతో ఇలాంటి ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు 40 వ డివిజన్ కార్పొటర్ ఆర్ బాలస్వామి రెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, ఇతర కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, యువ నాయకులు ఉమైర్ నాయకులు ఎస్. బి. అహమ్మద్ బాషా, మసీమ బాబు, నరపురెడ్డి సుబ్బారెడ్డి, అహమ్మద్, రామ్మోహన్ రెడ్డి, పస్తం అంజి, అబ్దుల్ రౌఫ్, షఫీఉల్లాహ్, బాదుల్లా, సిహెచ్ సునీల్ కుమార్, విజయ్ కిషోర్, మహిళా నాయకురాల్లు నసీం సుల్తానా, మౌలాని, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేపు సత్యనారాయణ స్వామి వ్రతం.

### శ్రీ లక్ష్మీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో.



కడప, కార్పొరేషన్ 24(తరణం విలేఖరి) పుష్యమాస పౌర్ణమి సందర్భంగా గడ్డి బజార్ లో ఉన్న శ్రీ లక్ష్మి సత్యనారాయణ స్వామి దేవస్థానం నందు ఉదయం 7.30 నిమిషములకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ఏర్పాటు చేసినట్లు ఆలయ వంశ పారం పర్య అర్చకులు విజయభట్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఆయన తెలిపారు. గురువారం గురు పౌర్ణమి వచ్చిన సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటే గురుదశ దోషాలుపోయి గురు అనుగ్రహం పొందుతారని అర్చకులు విజయభట్టర్ అన్నారు.

# నేడు జరగబోవు వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి .



లక్కిరెడ్డిపల్లె, జనవరి 24 తరణం విలేఖరిమండలంలోని రాయచోటి వేంపల్లి రోడ్డు మార్గంలోని కోర్టు ఎదురుగా నేడు నిర్వహించబోవు వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జడ్పిటిసి రమాదేవి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కోర్టు ఎదురుగా ఏర్పాటు చేయనున్న వైయస్సార్ ఆసరా ప్రోగ్రామ్ కార్యక్రమ ఏర్పాట్లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు అవుతున్నట్లు వారు తెలియజేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలకు నాలుగు విడతలుగా ఇస్తున్న ఆసరా కార్యక్రమాన్ని అక్క చెల్లెమ్మల ఖాతాలోకి జమ చేసి మాట నిలబెట్టుకున్న జగనన్న కు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మహిళలు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీలు , సర్పంచులు , వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.